ఖాళీ కొబ్బరి బొండాలతో జర జాగ్రత్త





ఓల్డుబోయినపల్లి అంజయ్య నగర్‌లో పడేసిన ఖాళీ కొబ్బరి బొండాలు

వాటితో దోమలు వృద్ధి చెందుతున్నాయంటున్న వైద్యులు

ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పడేస్తున్న వ్యాపారులు ● పట్టించుకోని అధికారులు

బాలానగర్, మే 7 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలం వచ్చిందంటే కొబ్బరి బొండాం నీళ్ల తాగేందుకు చాలా మంది ఇష్టపడుతుంటారు. తాగి పడేసిన కొబ్బరి బొండాలతో ప్రమాదం పొంచి ఉందని తెలియడం లేదు. ఖాళీ బొండాలను రోడ్డుపక్కన, ఇంటి పరిసరాల్లో పడేస్తే వాటిల్లో లార్వా వృద్ధి చెంది డెంగీ దోమలుగా రూపాంతరం చెందుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. తాగి పడేసిన కొబ్బరి బొండాలు, తాగిన ప్లాస్టిక్ టీ గ్లాసులను సంచుల్లో కట్టి జనావాసాలకు దూరంగా పడేయాలి. కానీ వ్యాపారులు ఇదేమీ పట్టించుకోకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని వైద్యులు అంటున్నారు.

డంపింగ్‌కు నిలయాలు వారాంతపు సంతలు

వారాంతపు సంతలు చెత్త డంపింగ్‌కు నిలయాలుగా మారుతున్నాయి. బాలానగర్, ఓల్డుబోయినపల్లిలో వారాంతపు సంతలు ముగిశాక వ్యాపారులు చెత్తను అక్కడే పడేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓల్డుబోయినపల్లి బ్యాంక్ కాలనీ, మల్లికార్జున నగర్, ఎల్బీనగర్, హస్మత్‌పేట, సమతానగర్, బాలానగర్ డివిజన్ వినాయకనగర్, రాజీవ్‌గాంధీ నగర్, ప్రశాంతినగర్ ఏరియాల్లో వారాంతపు సంతలు నిర్వహిస్తున్నారు. బాలానగర్ ప్రధాన రహదారి వెంట ఫుట్‌పాత్‌పై కొందరు కొబ్బరి బొండాలు, టైరు పంక్చర్ షాపులు, మధ్యాహ్న భోజనం దుకాణాలను నిర్వహిస్తున్నారు. చీకటి పడగానే ఖాళీ కొబ్బరి బొండాలు, తిన్న పేపర్ ప్లేట్లు, గ్లాసులు అక్కడే వదిలేస్తున్నారు.

ఐడీపీఎల్ ఫుట్‌పాత్‌పై నడవలేక పోతున్నాం

ఐడీపీఎల్ ఫుట్‌పాత్‌పై చెత్తా చెదారం, ఖాళీ కొబ్బరి బొండాలు వేస్తున్నారు. నడవ లేకపోతున్నాం. ఫుట్‌పాత్‌పై చెత్తా చెదారం వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- జి. సతీష్, బాలానగర్

వారంలో రెండు రోజులు దోమల మందు పిచికారీ చేస్తున్నాం



వారంలో రెండు రోజులు దోమల మందు పిచికారీ చేస్తున్నాం. లార్వా వృద్ధి చెందకుండా చర్యలు తీసుకుంటున్నాం. వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి.

- స్వామి, ఎంటమాలజీ సూపర్‌వైజర్, బాలానగర్



శివశంకర్‌నగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

రూ. 40 లక్షలతో యూజీడీ పైపులైన్

ఫతేనగర్, మే 7 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరవుతున్నాయని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. శివశంకర్‌నగర్ కాలనీ నుంచి ఎల్బీనగర్ ఎస్టీపీ వరకు రూ. 40 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జలమండలి బాలానగర్ సెక్షన్ మేనేజర్ అనిల్‌కుమార్, శివశంకర్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఓపెన్ డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

దశలవారీగా సమస్యల పరిష్కారం

బాలానగర్, మే 7 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం బాలానగర్ ప్రధాన రహదారిలో జరుగుతున్న ఓపెన్ డ్రెయిన్ డీసిల్టింగ్ పనులను జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ కవిత, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, బీఆర్‌ఎస్ నాయకుడు ఖాజా, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 7 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లో ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. గురువారం సాయంత్రం 6 గంటలకు స్వామివార్ల శాంతి కల్యాణం, రాత్రి 8 గంటలకు కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహిస్తారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ప్రసాద్ గురుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ విజయకుమార్ చౌదరి, అధ్యక్షుడు రామస్వామి, ప్రధాన కార్యదర్శి కేవీ రామారావు, కార్యనిర్వాహక కార్యదర్శి సీహెచ్ వాసు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మురళీకృష్ణ, అనూష దంపతులు

కేపీహెచ్‌బీలో చలివేంద్రం ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, మే 7 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ధనలక్ష్మి సెంటర్‌లో బాలూస్ మోడ్రన్ ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమ్మ సంఘం పీఆర్వో యానాల మురళీకృష్ణ, అనూష దంపతులు బుధవారం ప్రారంభించారు. చల్లని మినరల్ వాటర్‌తో పాటు మజ్జిగ, సద్ది శీతలపానీయాలు పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకుడు బాలు తెలిపారు.

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

కూకట్‌పల్లి, మే 7 (ఆంధ్రజ్యోతి): వీధి దీపాల నిర్వహణను జీహెచ్‌ఎంసీ గాలికి వదిలేసింది. కూకట్‌పల్లి పరిధిలోని పలు కాలనీల్లో పగలు, రాత్రి అనే తేడా లేకుండా వీధి దీపాలు నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. పట్టపగలు వీధి దీపాలు వెలుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. పగలు వీధి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



చిత్తారమ్మ గుడికి వెళ్లే రోడ్డులో పట్టపగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలు



హోమం నిర్వహిస్తున్న అర్చకుడు, పాల్గొన్న భక్తులు

ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి

కేపీహెచ్‌బీకాలనీ, మే 7 (ఆంధ్రజ్యోతి): వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బాలాజీనగర్, కేపీహెచ్‌బీలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో పంచామృత అభిషేకము, సామూహిక కుంకుమార్చన, గణపతి హోమం, మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



దామోదరం సంజీవయ్యకు నివాళులర్పిస్తున్న కర్క నాగరాజు తదితరులు

దామోదరం సంజీవయ్యకు నేతల నివాళి

ఫతేనగర్, మే 7 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్యకు నేతలు ఘనంగా నివాళులర్పించారు. గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మూసాపేట్ గూడ్స్‌షెడ్ రోడ్డులో సంజీవయ్య వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కర్క పెంటయ్య, బి. రాజు, బీజేపీ నాయకులు శివరాజ్, కర్క మహేష్, కార్మిక నాయకులు జగన్, శివ, దశరథ్, సతీష్‌రెడ్డి, సింహాచలం, భరత్, పాష పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

కూకట్‌పల్లి, మే 7 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల విషయంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు పది రోజులుగా ఫోన్ చేస్తున్నా స్పందించరా అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మండల కార్యాలయంలో ఇవ్వాలని చెబుతున్న అధికారులు.. ఇదే మండలం పరిధిలో ఉన్న ఇతర ఎమ్మెల్యేలకు అవే నిబంధనలు ఎందుకు వర్తించవని ప్రశ్నించారు. కాముని చెరువు పరిధిలో నిర్మాణ అనుమతులపై హైడ్రా అధికారులు ఎందుకు స్పందించడం లేదో చెప్పాలన్నారు. రోడ్డు లేకుండానే జీహెచ్‌ఎంసీ అధికారులు ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇచ్చారని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. చెరువు శిఖం పరిధిలో ఎక్కడ నిర్మాణాలు జరిగినా వెంటనే రంగంలోకి దిగుతున్న హైడ్రా అధికారులు కామునిచెరువు విషయంలో ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేపీహెచ్‌పీ ఫేజ్ 3 రమ్య గ్రౌండ్ సమీపంలో బీఆర్‌ఎస్ హయాంలోనే పాఠశాల నిర్మాణం చేపట్టామని గుర్తుచేశారు. పిల్లర్ల దశలో ఉన్న పాఠశాల నిర్మాణం విషయంలో అధికారులతో మాట్లాడాలని ప్రయత్నించినా వారు స్పందించలేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, మే 7 (ఆంధ్రజ్యోతి): సమస్య ఏదైనా సరే మనకు గుర్తుకు వచ్చేది పోలీస్ స్టేషన్. యాక్సిడెంట్ కేసులు, వరకట్న వేధింపులు, దొంగతనాలు, దోపిడీలు, మోసాలు, సైబర్ నేరాలు ఇలా దేనిపైన అయినా సంబంధిత పీఎస్‌లో ఫిర్యాదు చేయవచ్చు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 24/7 ఎప్పుడైనా ఫోన్‌చేసి సమాచారం ఇవ్వవచ్చు.

మూసాపేట సెక్టార్

పి. నాగేశ్వరరావు, ఎస్ఐ - 8712663145.

ప్రాంతాలు : రాఘవేంద్రనగర్ సొసైటీ, సేవాలాల్ తండా, కైత్లాపూర్, అంబేడ్కర్‌నగర్, ములుగు జయభారతి గార్డెన్, పవర్ నగర్, హబీబ్‌నగర్, శక్తినగర్, ముష్కిపేట్, యాదవ బస్తీ, జనతానగర్, ప్రగతినగర్, ఆంజనేయనగర్, గూడ్స్‌షెడ్ రోడ్డు

ప్రశాంత్‌నగర్ సెక్టార్

పి. రామకృష్ణ, ఎస్ఐ - 8712568115

ప్రాంతాలు: పాపారాయుడు నగర్, మైత్రినగర్, సాయిబాబా నగర్, విజ్ఞానపురి కాలనీ, ఏవీబీ పురం, శ్రీశ్రీ నగర్, ప్రశాంత్‌నగర్, రాజీవ్ గాంధీ నగర్, వెంకటేశ్వర నగర్.

కూకట్‌పల్లి సెక్టార్

పి. రామకృష్ణ, ఎస్ఐ - 8712568115

ప్రాంతాలు: కూకట్‌పల్లి, శాంతినగర్, వెంకట్రావునగర్, సంగీత్‌నగర్, దయార్‌గూడ, దేవీనగర్, శ్రీకృష్ణనగర్, ప్రకాష్‌నగర్, రామయ్య నగర్, శేషాద్రి నగర్, బాలకృష్ణ నగర్.

బాలాజీనగర్ సెక్టార్

ఎస్. సతీష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ - 8712663147

ప్రాంతాలు: బాలాజీనగర్, న్యూ బాలాజీ నగర్, వివేక్‌నగర్, ఐడీఎల్ ఏరియా, ఐడీఎల్ ఫ్యాక్టరీ, కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 మసీద్.

వివేకానందనగర్ సెక్టార్

దీక్షిత, ఎస్ఐ - 8712568329

ప్రాంతాలు: వీవీనగర్, ఏఎస్ రాజు నగర్, ఈనాడు కాలనీ, మెడికల్ సొసైటీ, సుమిత్రానగర్, పటేల్‌కుంట పార్కు, విజయనగర్ కాలనీ.

భాగ్యనగర్ సెక్టార్

కె. నరసింహ, ఎస్ఐ - 9640643483

ప్రాంతాలు: భాగ్యనగర్ కాలనీ, జయానగర్ కాలనీ, సాయిచరణ్ కాలనీ, మాధవీ నగర్ కాలనీ, హెచ్‌ఎంటీ శాతవాహన నగర్ కాలనీ, ఇంద్రా హిల్స్ శంషీగూడ విలేజ్, మహంకాళినగర్.

పెట్రోలింగ్-1 బీజేపీ కార్యాలయం వైపు - 8333993410

పెట్రోలింగ్-2 పోలీస్ స్టేషన్ వైపు - 8333993411

రాజ్యాంగంపై అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో కూకట్‌పల్లి చిత్తారమ్మ ఫంక్షన్‌హాల్‌లో భారత రాజ్యాంగంపై అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో కవులు, కళాకారులు పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ భారత ప్రజల కోసం రచించిన రాజ్యాంగంతో భావ ప్రకటన స్వేచ్ఛ లభించిందన్నారు. ప్రస్తుతం దేశంలో పూర్తిస్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదన్నారు. ప్రజలు కులాలు, మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని, ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తిస్థాయిలో కృషి చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, పాశం యాదగిరి, సిద్దేశ్వర్‌పటేల్, ఆస్కాని మారుతీసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌గన్‌తో హల్‌చల్ చేసిన వ్యక్తి అరెస్ట్

● రూ. 3.40 లక్షలు, 8 తులాల బంగారం, బైక్ స్వాధీనం

అమీర్‌పేట, మే 7 (ఆంధ్రజ్యోతి): ఐదు రోజుల క్రితం ఈస్ట్ శ్రీనివాసనగర్‌లో ఎయిర్ గన్‌తో హల్‌చల్ చేసిన నిందితుడిని ఎస్ఆర్‌నగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. అతడి నుంచి ఎయిర్ పిస్టల్, రూ.3.40 లక్షలు, 8 తులాల బంగారం, బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నానికి చెందిన అంతర్రాష్ట్ర దొంగ తిప్పరాజు రామకృష్ణ నెలన్నర క్రితం విశాఖ మధురానగర్ ద్వారకలో ఓ ఇంట్లో చోరీ చేశాడు. చోరీ చేసిన బంగారాన్ని బంజారాహిల్స్ రోడ్డు నంబర్.12లో నివసిస్తున్న సోదరి భాగ్యమ్మ, అల్లుడు అశోక్‌కు ఇచ్చాడు. ఆ బంగారాన్ని విక్రయించిన అశోక్ తన ప్రియురాలితో ఎంజాయి చేసేందుకు ఎస్ఆర్‌నగర్ వచ్చాడు.

ఈస్ట్ శ్రీనివాసనగర్‌లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు ద్విచక్ర వాహనంపై వచ్చిన అశోక్‌ను ఆపి వివరాలు అడిగారు. దీంతో పొంతన లేని సమాధానం చెప్పడంతో అతడి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేశారు. ఇందులో రూ.3.40 లక్షలు, ఎయిర్ పిస్టల్, 8 తులాల బంగారం లభించింది. అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తమదైన శైలిలో విచారించారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి



దీపక్(ఫైల్)

హైటెక్ సిటీ, మే 7 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతిచెందాడు. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా పరకాల మండలం, పులిగిల్ గ్రామానికి చెందిన ముత్యంరావు కుమారుడు మోకిడి దీపక్(29) ఓఆర్ఆర్ సమీపంలోని మల్లంపేటలో ఉంటూ ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో పనిచేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో మల్లంపేటలో ఇంటి నుంచి బయటకు వచ్చిన దీపక్ ఆల్విన్ కాలనీ, తులసినగర్‌లోని సోదరుడు మణికంఠ ఇంటికి వెళ్లాడు.

రాత్రి 11 గంటల వరకు అక్కడే ఉన్నాడు. అక్కడ నుంచి బుధవారం తెల్లవారు జామున 2.10 గంటల సమయంలో బోరబండ సమీపంలోని పర్వత్‌నగర్ నుంచి హైటెక్ సిటీ వైపు వెళ్లేందుకు బైక్‌పై బయలుదేరాడు. బిర్యానీ టైమ్స్ హోటల్ వద్ద వాటర్ ట్యాంకర్ డ్రైవర్ అకస్మాతుగా యూటర్న్ తీసుకున్నాడు. దీపక్ వాహనం అదుపు తప్పడంతో లారీ చక్రాల కింద పడిపోయాడు. తీవ్రమైనగాయాలవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. దీపక్ బావ కిషన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బలరాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

మన్యం వీరుడికి నివాళి



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని కేపీహెచ్‌బీ ఉషాముళ్లపూడి కమాన్ సమీపంలోగల ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు -హైదర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి)

బైక్‌ను ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

● ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

దుండిగల్, మే7 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి గాయాలయ్యాయి. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లాకు చెందిన కోమట రఘు(23) మూడు నెలలుగా గండిమైసమ్మ చౌరస్తా ప్రాంతంలో నివసిస్తూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో మరో ఇద్దరు యువకులతో కలిసి బైక్‌పై గండిమైసమ్మ నుంచి గాగిల్లాపూర్ వైపు బయలుదేరాడు. మార్గం మధ్యంలో పిస్తాహౌస్ ప్రాంతంలో కేకే ఎంటర్ ప్రైజెస్ వద్ద గుర్తుతెలియని వాహనం వీరి బైక్‌ను ఢీకొట్టింది. బైక్ నడుపుతున్న రఘు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇద్దరు గాయపడ్డారు. వీరిని బాచుపల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరుడు సాగర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్

జీడిమెట్ల, మే 7 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరిని ఎస్‌వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరులోని దత్తపీఠం ప్రాంతానికి చెందిన నర్సింహరాజు(45), నాగేశ్వరరావు(43) కొంత కాలంగా మహదేవపురంలో గది అద్దెకు తీసుకుని ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు.

సమాచారం అందుకున్న ఎస్‌వోటీ పోలీసులు బుధవారం మధ్యాహ్నం దాడిచేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. వారి నాలుగు బ్యాంక్ అకౌంట్లలో ఉన్న 3.62 లక్షల రూపాయలను సీజ్‌చేశారు. ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కేపీహెచ్‌బీకాలనీ, మే 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీతో పాటు ఒకేషనల్ కోర్సులో సీజీఏ, ఎ అండ్ టి, పీఎస్‌టీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ వెంకటయ్య తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, పదో తరగతి మార్కుల పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ తెచ్చుకొని దరఖాస్తు పూర్తిచేసి ఇవ్వాలని పేర్కొన్నారు.

ఎన్‌టీఏ సీయూఈటీలో

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కేపీహెచ్‌బీకాలనీ, మే 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎన్‌టీఏ సీయూఈటీ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్) ఫలితాల్లో కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మోహన్‌బాబు, రామకృష్ణ సూర్య, అస్మాబేగం, లావణ్య, బాలాజీని ప్రిన్సిపాల్ డా.అలివేలు మంగమ్మ, వైస్‌ప్రిన్సిపాల్ డా.కరుణాకర్ అభినందించారు.

చర్లపల్లి-బెర్హంపూర్ మార్గంలో 16 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ సిటీ, మే 7 (ఆంధ్రజ్యోతి):వేసవి రద్దీ నేపథ్యంలో చర్లపల్లి-బెర్హంపూర్ మార్గంలో 16 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నామని దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. ఈ నెల 9 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం రాత్రి 8.15 గంటలకు చర్లపల్లి నుంచి బెర్హంపూర్‌కు (07027).. ఈ నెల 10 నుంచి జూన్ 28 వరకు ప్రతి శనివారం బెర్హంపూర్ నుంచి చర్లపల్లికి(07028) ప్రత్యేక రైలు బయల్దేరుతుందని సీపీఆర్‌ఓ శ్రీధర్ తెలిపారు. ఈ రైళ్లు నల్లగొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, ఎలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపాడ, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లలో ఆగుతాయని ఆయన వెల్లడించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట రూ. 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జీ మిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 85, క్యారెట్ 21, గోబీపువ్వు 23, దొండకాయ 18, చిక్కుడుకాయ 35, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 21, క్యాప్సికం 45, ఆలుగడ్డ 25, కీర 28, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 80, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 25, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 18, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

కాల్‌మనీ కేటుగాళ్ల వేధింపులు..

అదృశ్యమైన దంపతులు ఆత్మహత్యా యత్నం

● కాపాడిన బంధువులు

హైదర్‌నగర్, మే 7 (ఆంధ్రజ్యోతి): డబ్బు వడ్డీకి ఇచ్చిన వారు వేధిస్తుండడంతో భరించలేక అదృశ్యమైన దంపతులు ఆత్మహత్యకు యత్నించారు. కేపీహెచ్‌బీలో నివసిస్తున్న శ్రీనివాస్, శోభ దంపతులు డబ్బు అప్పు తీసుకున్నారు. కొంత చెల్లించినా కాల్‌మనీ కేటుగాళ్లు భూమి రాయించుకోవడంతోపాటు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తుండడంతో ఈనెల 4వ తేదీన కనిపించకుండా పోయారు. చనిపోవడం తప్ప తమకు వేరే మార్గం లేదని బుధవారం మధ్యప్రదేశ్ ఇండోర్ రైల్వేస్టేషన్‌లో పట్టాలపై ఆత్మహత్యకు యత్నించారు. సమీపంలో ఉన్నవారు కేకలు వేయడంతో అప్పటికే ఆ ప్రాంతంలో వెతుకుతున్న బంధువులు వారిని కాపాడారు. ఇద్దరు పిల్లల గురించి ఆలోచించాలని, తాము అండగా ఉంటామని బంధువులు హామీ ఇవ్వడంతో దంపతులు నగరానికి రావడానికి అంగీకరించారు. తెలిసిన వ్యక్తి ఒకరు ఇద్దరినీ బస్సులో హైదరాబాద్ తీసుకొస్తున్నారు. గురువారం భార్యాభర్తలు ఇద్దరికీ పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్లు తెలిసింది.



టపాసులు కాల్చుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆపరేషన్ సిందూర్‌పై సంబరాలు

హైదర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి): పహల్గాం ఘటనకు ప్రతీకారానికి చిహ్నమే ఆపరేషన్ సిందూర్ అని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్‌లో ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసిన నేపథ్యంలో బుధవారం ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో నాయకులు, స్థానికులతో కలిసి కార్పొరేటర్ టపాసులు కాల్చారు. ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదులకు భారత్ గట్టిగా సమాధానం చెప్పిందన్నారు.

టీడీపీ మహేశ్వరం పరిశీలకుడిగా శివకుమార్



హైదర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి): టీడీపీ మహేశ్వరం నియోజకవర్గ పరిశీలకుడిగా కూకట్‌పల్లికి చెందిన రామోజు శివకుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో టీడీపీ గ్రామ, మండల, వార్డుస్థాయి కమిటీల ఏర్పాటుకు పరిశీలకుడిగా నియమించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



టపాసులు కాల్చుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆపరేషన్ సింధూర్‌పై సంబరాలు

హైదర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి): పహల్గామ్ బాధిత మహిళల ప్రతీకారానికి చిహ్నమే ఆపరేషన్ సింధూర్ అని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌లో ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసిన నేపథ్యంలో బుధవారం ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో నాయకులు, స్థానికులతో కలిసి కార్పొరేటర్ టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదులకు భారత్ గట్టిగా సమాధానం చెప్పిందన్నారు.

ఇఫ్లూలో దూరవిద్యపై మేధోమథనం

హైదరాబాద్‌సిటీ, మే 7(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ)లో దూర విద్యపై మేధోమథనం నిర్వహించారు. 'బియాండ్ గ్రేడింగ్: మాస్టరింగ్ కన్‌స్ట్రక్టివ్ ఫీడ్‌బ్యాక్ ఆన్ డిస్టెన్స్ లెర్నింగ్' అనే పేరుతో మూడు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఇఫ్లూ వీసీ ఎన్. నాగరాజు మాట్లాడారు. దూర విద్య కార్యక్రమాలను మరింత నైపుణ్య ఆధారితంగా, ఉద్యోగ ఆధారితంగా తీర్చిదిద్దాలని డైరెక్టరేట్‌ను కోరారు. దూరవిద్య విద్యార్థుల అభ్యాస అనుభవాన్ని సుసంపన్నం చేయడంలో నిర్మాణాత్మక అంశాలను వివరించారు. ఇన్‌చార్జి ప్రొఫెసర్ నర్సింహారావు ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్‌లలో దూర విద్యకు పెరుగుతున్న ప్రాముఖ్యతను తెలిపారు. హెచ్‌సీయూ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ వర్చువల్ లెర్నింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. జిలానీ, ఓయూలోని ప్రొఫెసర్ జి.రామ్‌రెడ్డి, సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.బి. రెడ్డి దూరవిద్యపై పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎస్. జయరాజు తదితరులు పాల్గొన్నారు.



అధ్వానంగా మారిన మంజీరా రోడ్డు

అధ్వాన స్థితిలో రోడ్డు.. పట్టించుకోని అధికారులు

చందానగర్, మే 7(ఆంధ్రజ్యోతి): చందానగర్ మున్సిపల్ కార్యాలయం నుంచి హఫీజ్‌పేట్ డివిజన్ ఆర్టీసీ కాలనీ వరకు గల మంజీరా పైప్‌లైన్ రోడ్డు అధ్వానంగా మారింది. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. గుంతల మయంగా ఉన్న రోడ్డుకు కనీసం మరమ్మతులు చేయడం లేదు. దీంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వచ్చే వర్షకాలంలో ఈ గుంతలు మరింత పెద్దవిగా మారితే ఈ మార్గంలో రాకపోకలు సాగించే వీలుండదని వాహనదారులు, పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేయాలని వారు కోరుతున్నారు.

జోనల్ కమిషనర్‌కు సత్కారం

గచ్చిబౌలి, మే 7(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడేను, శేరిలింగంపల్లి సర్కిల్ ఉపకమిషనర్ ప్రశాంతిలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరు శేరిలింగంపల్లికి బదిలీపై వచ్చారు. మొదటిసారి కలిసిన సందర్భంగా వారిని సత్కరించారు.



జోనల్ కమిషనర్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్



అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

ఖాజాగూడలో అక్రమ నిర్మాణం సీజ్

రాయదుర్గం, మే 7(ఆంధ్రజ్యోతి): ఖాజాగూడ సాయిఐశ్వర్య కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని బుధవారం జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

కాల్‌మనీ కేటుగాళ్ల వేధింపులు..


అదృశ్యమైన దంపతుల ఆత్మహత్యాయత్నం

- కాపాడిన బంధువులు

హైదర్‌నగర్, మే 7 (ఆంధ్రజ్యోతి): డబ్బు వడ్డీకి ఇచ్చిన వారు వేధిస్తుండడంతో భరించలేక అదృశ్యమైన దంపతులు ఆత్మహత్యకు యత్నించారు. కేపీహెచ్‌బీలో నివసిస్తున్న శ్రీనివాస్, శోభ దంపతులు డబ్బు అప్పు తీసుకున్నారు. కొంత చెల్లించినా కాల్‌మనీ కేటుగాళ్లు భూమి రాయించుకోవడంతోపాటు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తుండడంతో ఈనెల 4వ తేదీన కనిపించకుండా పోయారు. చనిపోవడం తప్ప తమకు వేరే మార్గం లేదని బుధవారం మధ్యప్రదేశ్ ఇండోర్ రైల్వేస్టేషన్‌లో పట్టాలపై ఆత్మహత్యకు యత్నించారు. సమీపంలో ఉన్నవారు కేకలు వేయడంతో అప్పటికే ఆ ప్రాంతంలో వెతుకుతున్న బంధువులు వారిని కాపాడారు. ఇద్దరు పిల్లల గురించి ఆలోచించాలని, తాము అండగా ఉంటామని బంధువులు హామీ ఇవ్వడంతో దంపతులు నగరానికి రావడానికి అంగీకరించారు. గురువారం వారికి పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్లు తెలిసింది.

దామోదరం సంజీవయ్యకు నేతల నివాళి

ఫతేనగర్, మే 7 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు నేతలు ఘనంగా నివాళులర్పించారు. గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మూసాపేట్ గూడ్స్‌షెడ్ రోడ్డులో సంజీవయ్య వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కర్క పెంటయ్య, బి.రాజు, బీజేపీ నాయకులు శివరాజ్, కర్క మహేష్, కార్మిక నాయకులు జగన్, శివ, దశరథ్, సతీష్‌రెడ్డి, సింహాచలం పాల్గొన్నారు.



దామోదరం సంజీవయ్యకు నివాళులర్పిస్తున్న కర్క నాగరాజు తదితరులు

పనులు ప్రారంభమయ్యేనా?

- చందానగర్‌లో శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం
- గతంలో మధ్యలోనే నిలిచిపోయిన పనులు
- ఇటీవల నిధులు మంజూరైనా ప్రారంభం కాని వైనం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

చందానగర్, మే 7(ఆంధ్రజ్యోతి): చందానగర్ జాతీయ రహదారి(65) నుంచి అమీన్‌పూర్ కమాన్ వరకు శ్రీదేవి థియేటర్ 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. ఈ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్‌కు చెక్ పెట్టవచ్చని అధికారలు నిర్ణయానికి వచ్చారు. ప్రతిపాదనలు రూపొందించి జీహెచ్ఎంసీకి పంపించారు. రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడంతో 7 జూలై 2018లో అప్పటి రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పనులను ప్రారంభించారు. రోడ్డు విస్తరణకు ఉన్న అడ్డంకులను కొంత వరకు తొలగించి విస్తరణ కొంతమేర చేశారు. నిధుల కొరతతో కొన్ని నెలలుగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అయితే 2018లో ప్రారంభమైన పనులు నేటికీ పూర్తి కాకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు చందానగర్ నుంచి అమీన్‌పూర్ కమాన్ వరకు రోడ్డు నిర్మాణం కోసం జీహెచ్ఎంసీ 4 నెలల క్రితం రూ.24 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో చేపట్టాల్సిన నిర్మాణ పనులు నేటికీ ప్రారంభం కాలేదు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా 2.2 కిలోమీటర్ల మేర పనులు చేయనున్నారు. సెంట్రల్ లైటింగ్, రోడ్డుకు ఇరువైపులా గార్డెనింగ్, సర్వీస్ రోడ్డు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం చేయాల్సి ఉంది.



శ్రీదేవి థియేటర్ రోడ్డు

15 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం



శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులను 15 రోజుల్లో ప్రారంభిస్తాం. నిధుల కొరతతో పనులు నిలిచిపోయాయి. రూ.24 కోట్లు మంజూరైన క్రమంలో త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం.

- మంజుల రఘునాథ్‌రెడ్డి, చందానగర్ కార్పొరేటర్

నేడు ధర్మపురిక్షేత్రంలో

త్రిమూర్తుల కల్యాణ మహోత్సవం

మియాపూర్, మే 7(ఆంధ్రజ్యోతి): మియాపూర్ ధర్మపురి క్షేత్రంలో త్రిమూర్తుల కల్యాణ మహోత్సవం గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టీ గొట్టిపాటి సత్యవాణి తెలిపారు. బ్రహ్మకు సరస్వతి అమ్మవారితో, వెంకటేశ్వరస్వామికి పద్మావతి అమ్మవారితో, దుర్గామల్లేశ్వరస్వామికి బ్రాహ్మరీ దుర్గాబింక దేవితో కల్యాణం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.



ఉప కమిషనర్ ప్రశాంతితో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

ఉప కమిషనర్‌కు శుభాకాంక్షలు

గచ్చిబౌలి, మే 7(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ ఉపకమిషనర్ ప్రశాంతికి గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఆమెను కలిసి సత్కరించారు. గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.



లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న రైల్వే పోలీసులు



మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న రాయదుర్గం పోలీసులు

ఆపద సమయంలో రక్షణకు మాక్‌డ్రిల్

లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో..

చందానగర్, మే 7(ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో బుధవారం రైల్వే పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధ సమయంలో ప్రజలు తమను తాము రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్‌డ్రిల్ ద్వారా అవగాహన కల్పిస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.

ఐటీ కారిడార్‌లో..

రాయదుర్గం, మే 7(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి, మణికొండ, టీహబ్ ప్రాంతాల్లో బుధవారం రాయదుర్గం పోలీసులు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రమాద సమయంలో ఎలా తప్పించుకోవాలి, ఎలా వ్యవహరించాలనే దానిపై స్థానికులకు, ఐటీ ఉద్యోగులకు పోలీసులు అవగాహన కల్పించారు.



ట్యాంకర్‌తో సరఫరా చేసిన నీటిని పార్కులో మొక్కలకు వాడుతున్న వాచ్‌మెన్

పార్కులో పచ్చదనానికి అధికారుల చర్యలు

గచ్చిబౌలి, మే 7(ఆంధ్రజ్యోతి): పచ్చదనం కనుమరుగు అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి జీహెచ్ఎంసీ బయోడైవర్సిటీ అధికారులు స్పందించారు. లింగంపల్లి ప్రాంతంలోని హుడాట్రేడ్ సెంటర్ కాలనీ పెద్దపార్కుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు కాలనీవాసులు తెలిపారు. రాబోయే వర్షాకాలం వరకు నీటిని సరఫరా చేసి పార్కును పూర్వస్థితికి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఆంధ్రజ్యోతికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

చెత్త కుప్పల తొలగింపు

చందానగర్, మే 7(ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన అధ్వానంగా పారిశుధ్య నిర్వహణ కథనానికి చందానగర్ శానిటేషన్ అధికారులు స్పందించారు. రోడ్లపై ఉన్న చెత్తకుప్పలను తొలగించారు. దీంతో స్థానికులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

టీడీపీ మహేశ్వరం పరిశీలకుడిగా శివకుమార్

హైదర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి): టీడీపీ మహేశ్వరం నియోజకవర్గ పరిశీలకుడిగా కూకట్‌పల్లికి చెందిన రామోజు శివకుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో టీడీపీ గ్రామ, మండల, వార్డుస్థాయి కమిటీల ఏర్పాటుకు పరిశీలకుడిగా నియమించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



శివకుమార్

చర్లపల్లి-బెర్హంపూర్ మార్గంలో 16 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ సిటీ, మే 7(ఆంధ్రజ్యోతి): వేసవి రద్దీ నేపథ్యంలో చర్లపల్లి-బెర్హంపూర్ మార్గంలో 16 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. ఈ నెల 9 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం రాత్రి 8.15 గంటలకు చర్లపల్లి నుంచి బెర్హంపూర్‌కు (07027).. ఈ నెల 10 నుంచి జూన్ 28 వరకు ప్రతి శనివారం బెర్హంపూర్ నుంచి చర్లపల్లికి(07028) ప్రత్యేక రైలు బయల్దేరనున్నట్లు సీపీఆర్‌ఓ శ్రీధర్ తెలిపారు. ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, ఎలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపాడ, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లలో ఆగుతాయని ఆయన వెల్లడించారు.



జగద్గిరిగుట్టలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్



వేమనరెడ్డి కాలనీలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

ఘనంగా కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

చందానగర్, మే 7(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి సమాజాభివృద్ధికి కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం చందానగర్ డివిజన్ వేమనరెడ్డి కాలనీ రామాలయంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కళశయాత్ర, కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై సంఘం సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రాఘునాథ్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజాన్ని శాసించే శక్తి ఆర్యవైశ్యులకు ఉందని, ఆ సామాజికవర్గంలోని పేదల పిల్లల చదువుకు చేయూత నివ్వాలని సూచించారు. సంఘం సభ్యులు పంబ మల్లేష్, శ్రీనివాస్‌గుప్తా, లక్ష్మణ్, సంపత్‌కుమార్, జయకృష్ణ, వనమా శ్రీనివాస్, నటరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో..

హైదర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహనకు వర్క్‌షాప్

హైదర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో కూకట్‌పల్లి చిత్తారమ్మ ఫంక్షన్‌హాల్‌లో భారత రాజ్యాంగంపై అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, పెద్దఎత్తున పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ భారత ప్రజల కోసం రచించిన రాజ్యాంగంతో భావ ప్రకటన స్వేచ్ఛ లభించిందన్నారు. ప్రస్తుతం దేశంలో పూర్తిస్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదన్నారు. ప్రజలు కులాలు, మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని, ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, పాశం యాదగిరి, సిద్దేశ్వర్‌పటేల్, ఆస్కాని మారుతీసాగర్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు



కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు, వైద్యులు

ఘనంగా మాతృ దినోత్సవం

రాయదుర్గం, మే 7(ఆంధ్రజ్యోతి): మాతృదినోత్సవాన్ని (మే 11న) పురస్కరించుకుని కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ ఎ మెమొరబుల్ సెలబ్రేషన్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో తల్లుల గొప్పతనాన్ని వివరించారు. ముఖ్య అతిథిగా ఎలికో లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వనిత దాట్ల హాజరై మాతృమూర్తుల శ్రమ, శక్తి గురించి మాట్లాడారు. పిల్లల కోసం ఆటలు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ హైటెక్‌సిటీ సీఓఓ నీలేష్‌గుప్తా, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్.వి.లక్ష్మి, సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ శైలజ కంభంపాటి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్

జీడిమెట్ల, మే 7(ఆంధ్రజ్యోతి): ఐపీఎల్ క్రికెట్ పోటీల సందర్భంగా బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరిని ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరులోని దత్తపీఠం ప్రాంతానికి చెందిన నర్సింహరాజు(45), నాగేశ్వరరావు(43) కొంతకాలంగా మహదేవపురంలో గది అద్దెకు తీసుకుని ఐపీఎల్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. పక్కా సమాచారంతో మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు బుధవారం మధ్యాహ్నం దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నాలుగు బ్యాంక్ అకౌంట్లలో ఉన్న రూ.3.62 లక్షలు సీజ్ చేశారు.

లిఫ్ట్ గుంతలో పడి వృద్ధురాలి మృతి

జీడిమెట్ల, మే 7(ఆంధ్రజ్యోతి): కూతురు ఇంటికి వచ్చిన వృద్ధురాలు ప్రమాదవశాత్తు లిఫ్ట్‌గుంతలో పడి మృతిచెందిన ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. గోదావరిఖనికి చెందిన ఓద్యాల రాజేశ్వరి(69) కుత్బుల్లాపూర్‌లో ఉంటున్న కుమార్తె రామలక్ష్మి, అల్లుడిని చూడటానికి మూడు రోజుల క్రితం వచ్చింది. లిఫ్ట్ గురించి అవగాహన లేని రాజేశ్వరి.. లిఫ్ట్ ఎక్కే క్రమంలో జారి గుంతలో పడి చనిపోయింది. అయితే మూడు రోజులుగా రాజేశ్వరి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం సాయంత్రం లిఫ్ట్ గుంత నుంచి దుర్వాసన రావడంతో అపార్టుమెంట్ వాసులు పరిశీలించగా రాజేశ్వరి మృతదేహం కనిపించింది. వారి సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

మన్యం వీరుడికి నివాళి



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని కేపీహెచ్‌బీ ఉషాముళ్లపూడి కమాన్ వద్ద ఆయన విగ్రహానికి నివాళులర్పిస్తున్న క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు

-హైదర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి)



ఓపెన్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

దశలవారీగా సమస్యల పరిష్కారం

బాలానగర్, మే 7 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం బాలానగర్ ప్రధాన రహదారిలో జరుగుతున్న ఓపెన్ డ్రైన్ డీసిల్టింగ్ పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ కవిత, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, బీఆర్ఎస్ నాయకుడు ఖాజా, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

ఘనంగా కన్యకాపరమేశ్వరి జయంతి

గాజులరామారం, మే7 (ఆంధ్రజ్యోతి): వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతిని గాజులరామారం వీఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. భక్తులు కుంకమార్చన, రుద్రాభిషేకం, లలితా సహస్ర నామ పారాయణం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంద్రసేనగుప్తా, రాధాకిషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న లక్ష్మణ్

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి: సీఐటీయూ

జీడిమెట్ల, మే 7 (ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక నాలుగు నల్లచట్టాలను రద్దు చేయాలని ఈనెల 20వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయం వంతం చేయాలని కోరుతూ సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ఆధ్వర్యంలో జీడిమెట్ల పారిశ్రామికవాడలో బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందన్నారు. కార్మిక హక్కుల సాధన కోసం సాగుతున్న ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అంజయ్యయ, కృష్ణ, సంతోష్, రాములు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేస్తున్న లేబర్‌సెల్ నాయకులు

ప్రతి కార్మికుడికి 'వెల్ఫేర్' కార్డులు అందించాలి

పేట్‌బషీరాబాద్, మే 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణరాష్ట్ర కార్మికుల సంక్షేమం కోసం బీఓడబ్ల్యూ వెల్ఫేర్ కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కకు టీపీసీసీ లేబర్ సెల్ మేడ్చల్ అధ్యక్షుడు కె. సుదర్శన్‌రెడ్డి లేబర్‌సెల్ నాయకులతో కలసి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక చట్టంలో మార్పు తీసుకొచ్చి భవన నిర్మాణ, ఇతర నిర్మాణ యజమానులకు సంబంధిత శాఖల ద్వారా ప్రత్యేక షరతులు విధించి అర్హులైన ప్రతిఒక్క నిర్మాణరంగ కార్మికుడికి బీఓసీడబ్ల్యూ కార్డులు అందజేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో లేబర్‌సెల్ నాయకులు భాస్కర్, కె.ఉపేందర్‌రెడ్డి, కె.గోపాల్ ముదిరాజ్, ఎం.సంపత్ కుమార్‌గౌడ్‌లు ఉన్నారు.

చర్లపల్లి-బెర్హంపూర్ మార్గంలో 16 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ సిటీ, మే 7(ఆంధ్రజ్యోతి): వేసవి రద్దీ నేపథ్యంలో చర్లపల్లి-బెర్హంపూర్ మార్గంలో 16 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. ఈ నెల 9 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం రాత్రి 8.15 గంటలకు చర్లపల్లి నుంచి బెర్హంపూర్‌కు (07027).. ఈ నెల 10 నుంచి జూన్ 28 వరకు ప్రతి శనివారం బెర్హంపూర్ నుంచి చర్లపల్లికి(07028) ప్రత్యేక రైలు బయల్దేరనున్నట్లు సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, ఎలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపాడ, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లలో ఆగుతాయని ఆయన వెల్లడించారు.



టపాసులు కాల్చుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆపరేషన్ సింధూర్‌పై సంబరాలు

హైదర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి): పహల్గామ్ బాధిత మహిళల ప్రతీకారానికి చిహ్నమే ఆపరేషన్ సింధూర్ అని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌లో ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసిన నేపథ్యంలో బుధవారం ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండలో నాయకులు, స్థానికులతో కలిసి కార్పొరేటర్ టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదులకు భారత్ గట్టిగా సమాధానం చెప్పిందన్నారు.

కాల్‌మనీ కేటుగాళ్ల వేధింపులు..

అదృశ్యమైన దంపతుల ఆత్మహత్యాయత్నం

● కాపాడిన బంధువులు

హైదర్‌నగర్, మే 7 (ఆంధ్రజ్యోతి): డబ్బు వడ్డీకి ఇచ్చిన వారు వేధిస్తుండడంతో భరించలేక అదృశ్యమైన దంపతులు ఆత్మహత్యకు యత్నించారు. కేపీహెచ్‌బీలో నివసిస్తున్న శ్రీనివాస్, శోభ దంపతులు డబ్బు అప్పు తీసుకున్నారు. కొంత చెల్లించినా కాల్‌మనీ కేటుగాళ్లు భూమి రాయించుకోవడంతోపాటు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తుండడంతో ఈనెల 4వ తేదీన కనిపించకుండా పోయారు. చనిపోవడం తప్ప తమకు వేరే మార్గం లేదని బుధవారం మధ్యప్రదేశ్ ఇండోర్ రైల్వేస్టేషన్‌లో పట్టాలపై ఆత్మహత్యకు యత్నించారు. సమీపంలో ఉన్నవారు కేకలు వేయడంతో అప్పటికే ఆ ప్రాంతంలో వెతుకుతున్న బంధువులు వారిని కాపాడారు. ఇద్దరు పిల్లల గురించి ఆలోచించాలని, తాము అండగా ఉంటామని బంధువులు హామీ ఇవ్వడంతో దంపతులు నగరానికి రావడానికి అంగీకరించారు. గురువారం వారికి పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్లు తెలిసింది.

రోడ్డుపైనే ఆటోల రిపేరింగ్

●రాకపోకలకు వాహనదారుల అవస్థలు
●పట్టించుకోని జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసు అధికారులు

షాపూర్‌నగర్, మే 7(ఆంధ్రజ్యోతి): రోడ్డును ఆక్రమించి ఆటోలకు మరమ్మతులు చేస్తుండటంతో ఆ రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం ప్రధాన రహదారిలోని జలమండలి కార్యాలయం నుంచి షాపూర్‌నగర్ చౌరస్తా వరకు రోడ్డు



రోడ్డుపైనే ఆటోలకు రిపేర్ చేస్తుండటంతో ఎదురుగా వస్తున్న వాహనాల్ని దాటేందుకు అవస్థలు



రిపేర్ కోసం ఆటోలను రోడ్డుపై వరుసగా నిలిపిన దృశ్యం

పొడవునా ఆటోల స్పేర్‌పార్ట్స్ విక్రయించే దుకాణాలు ఉండటంతో స్పేర్‌పార్ట్స్ కోసం వచ్చిన వారు, మరమ్మతుల కోసం వచ్చిన వారి ఆటోలతో నిండిపోతోంది. ఆటోలను రోడ్డుపైనే నిలిపి మరమ్మతులు చేస్తున్నారు. రిపేర్ పూర్తయ్యేందుకు నాలుగైదు గంటల సమయం పడుతోంది. అసలే ఇరుకురోడ్డు, దీనికితోడు రోడ్డుపై ఆటోలకు మరమ్మతులు చేస్తుండటంతో ఆ రోడ్డుపై వెళ్లేవారు ఎదురుగా వచ్చే వాహనాన్ని దాటుకొని వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై ఆటోలను ఎలా నిలుపుతారని ఎవరైనా అడిగితే వారిపై డ్రైవర్లను, మెకానిక్‌లు దౌర్జన్యం చేయడం, దూషించడం వంటివి చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి జలమండలి కార్యాలయం నుంచి షాపూర్‌నగర్ చౌరస్తా వరకు రోడ్డుపై ఆటోలను నిలుపకుండా, మరమ్మతులు చేయకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఉచిత వైద్యశిబిరాల నిర్వహణకు ముందుకు రావాలి

●ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్,మే 7(ఆంధ్రజ్యోతి): పేదల నివాస ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాల నిర్వహణకు ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. జీడిమెట్ల డివిజన్‌లోని అయోధ్యానగర్ కమ్యూనిటీహాల్‌లో గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్, బైబిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. బస్తీల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని, గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్యశిబిరం వల్ల పేదలకు మేలు జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలి

దుండిగల్,మే7(ఆంధ్రజ్యోతి): మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించివేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. పహల్గాంలో ఉగ్రదాడికి వ్యతిరేకంగా మంగళవారం రాత్రి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సిందూర్‌పై స్పందిస్తూ బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మానవాళికి నష్టం కలిగించే న్మాదం,ఉగ్రవాద చర్యలను భూస్థాపితం చేయాలన్నారు.ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టి వీ రోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి అండంగా ఉందామని, భారతీయుడైనందుకు గర్విస్తున్నానని వివేకానంద్ పేర్కొన్నారు.



సీతారామరాజు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

జీడిమెట్ల, మే7 (ఆంధ్రజోతి): అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ సాయిబాబానగర్, అపురూపకాలనీల్లో నిర్వహించారు. విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎంఎస్ వాసు, విజేందర్‌రెడ్డి, రవి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న పోలీస్ అధికారులు

'సుచిత్ర'లో మాక్‌డ్రిల్

పేట్‌బషీరాబాద్, మే7 (ఆంధ్రజ్యోతి): సుచిత్ర చౌరస్తాలో పేట్‌బషీరాబాద్ పోలీసులు బుధవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనంతో సైరన్ మోగించారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో భారత సైనిక దళాలు మంగళవారం అర్ధరాత్రి ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. కాగా, ఎలాంటి అత్యవసర పరిస్థితులు వచ్చినా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకే ఈ డ్రిల్ నిర్వహించామని డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు, సీఐ విజయవర్ధన్, ట్రాఫిక్ సిఐ నాగరాజు,ఎస్ఐలు పాల్గొన్నారు.

చోరీ కోసం వెళ్లి చంపేశాడు!

●పాతనేరస్థుడే హంతకుడు
●వృద్ధదంపతుల హత్యను 48 గంటల్లో ఛేదించిన పోలీసులు
●నిందితుడి అరెస్టు, సొత్తు స్వాధీనం

పేట్‌బషీరాబాద్, మే 7 (ఆంధ్రజ్యోతి): వృద్ధ దంపతులను అతి కిరాతకంగా హత్యచేసిన నిందితుడిని అల్వాల్ పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 5న జరిగిన ఈ జంట హత్య మిస్టరీని మేడ్చల్ సీసీఎస్, ఎస్ఓటీ అల్వాల్ పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో 48 గంటల్లో ఛేదించారు. నిందితుడి అరెస్టు వివరాలను అడిషనల్ డీసీపీ పురుషోత్తం, పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములుతో కలిసి మేడ్చల్ జోన్ డీసీపీ కె.కోటిరెడ్డి పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ లో బుధవారం వెల్లడించారు. డీసీపీ కథనం ప్రకారం.. అల్వాల్ మచ్చబొల్లారం కృష్ణానగర్‌కు చెందిన చింతకింది అనిల్(37) చిన్ననాటి (2003) నుంచే దొంగతనాలు చేస్తూ జువైనల్ హోమ్‌కు వెళ్లొచ్చాడు. అయినా అతడి ప్రవర్తనలో మార్పురాలేదు. 2016లో బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో 16 ఏళ్లపై లైంగికదాడికి పాల్పడి, హత్య చేయడంతో పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో ఇతడికి కోర్టు జీవిత ఖైదు విధించింది. కాగా, హైకోర్టు ఉత్తర్వులతో గతనెల 26న జైలు నుంచి బయటకు వచ్చాడు. మళ్లీ దొంగతనాలు చేసేందుకు సూర్యానగర్ కాలనీలో పలుచోట్ల రాత్రిపూట రెక్కీ నిర్వహించాడు.. పోలీసులు చూస్తే గుర్తు పడతారని ఉదయాన్నే బస్సు ఎక్కి అక్కడి నుంచి బస్టాండ్‌కు వెళ్లి పడుకొనేవాడు. ఇలా ఉండగా, ఈనెల 2వ తేదీ రాత్రి అల్వాల్ ప్రాంతంలో ఓ ఇంటి తాళాలు పగలగొడుతుండగా అలికిడికి ఇంట్లోవారు నిద్ర లేవడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. 3వ తేదీ రాత్రి 11.30కి సూర్యానగర్ కాలనీలో తిరుగుతూ ఓ ఇంటికి వెళ్లి తలుపు రంధ్రం నుంచి తొంగి చూశాడు. ఇంట్లో నిద్రపోతున్న వృద్ధ దంపతులు కనిపించారు. దీంతో పక్కనే ఉన్న సెంట్రింగ్ కర్రతో డోర్‌ను బద్దలుకొట్టి లోపలికి వెళ్లాడు. నిద్రపోతున్న ఆలీ కనకయ్య, రాజమ్మ దంపతులను అదే కర్రతో కొట్టి చంపేశాడు. వారి వంటిపై ఉన్న బంగారం, వెండితో పాటు ఇంట్లోని నగదు, సెల్‌ఫోన్‌ను దోచుకెళ్లాడు. మృతుల కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు హత్య జరిగిన ఇంటి నుంచి 100 కెమెరాలను జల్లెడపట్టారు. జంట హత్యలకు ముందు రోజు అదే కాలనీలో ఇంటితాళాలను పగలగొడుతున్న సన్నివేశాలు సీసీ కెమెరాల్లో కనిపించాయి. ఈ క్రమంలో అనిల్‌ను అరెస్ట్ చేసి విచారించగా తానే వృదదంపతులను హత్య చేసినట్టు అంగీక రించాడు. ఇతడి వద్ద నుంచి 20 వేల నగదు, 152 గ్రాముల వెండి, ఒక గ్రాము పుస్తె, ఒక గ్రాము బంగారం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు.



నిందితుడి అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి

నిందితుడిపై 29 కేసులు..

నిందితుడు అనిల్‌పై అల్వాల్, బొల్లారం, నర్సాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 29 కేసులు నమోదై ఉన్నాయని, వీటిలో 21 దొంగతనాలు, రెండు దోపిడీ, ఒక అత్యాచారం, హత్య కేసు, రెండు హత్యాయత్నం తదితర కేసులున్నాయన్నారు. జైల్ నుంచి బెయిల్‌పై వచ్చిన వారిపై పోలీస్ నిఘా ఉంటుందని డీసీపీ తెలిపారు. ఈ కేసును ఛేదించిన అల్వాల్, ఎస్ఓటీ, సీసీఎస్ పోలీసులకు రివార్డులను అందిస్తామన్నారు. సమావేశంలో అల్వాల్ సీఐ రాహుల్‌దేవ్, ఎస్ఓటీ సీఐ శ్యాం సుందర్‌రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ తిప్పన్న, సిబంది పాల్గొన్నారు.



పాఠశాలలోని ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న విద్యాకమిషన్ చైర్మన్ మురళి తదితరులు

విద్యాకమిషన్ ఛైర్మన్ కొంపల్లి పాఠశాల పరిశీలన

పేట్‌బషీరాబాద్, మే 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ విద్యా ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యురాలు కె.జ్యోత్స్నశివారెడ్డి బుధవారం పరిశీలించారు. కొంపల్లి మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడున్న మౌలిక సదుపాయాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకొన్నారు. పాఠశాలలోని ఖాళీ స్థలం మొత్తం విద్యార్థులకు ఉపయోగపడేలా చూసుకోవాలని చైర్మన్ మురళి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రీజనల్ జాయింట్ డైరెక్టర్, కుత్బుల్లాపూర్ మండల అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

'దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయండి'

నిజాంపేట్,మే7(ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రాజీవ్ యువవికాసం, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించాలని కార్పొరేషన్‌లో పని చేస్తున్న వివిధ శాఖాధిపతులు, వార్డు అధికారులను కమిషనర్ సాబేర్ అలీ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల దరఖాస్తుల పరిశీలనపై బుధవారం ఆయన అధికారులను సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ జోత్స్నాదేవి, డీఈ వసంత, యూనస్, మేనేజర్ పవన్‌కుమార్, రెవెన్యూ అధికారి రమేష్, జయరాజ్, ప్రియాంక సిబ్బంది పాల్గొన్నారు.

21లోగా డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

దుండిగల్,మే7(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 'దోస్త్ 2026' ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఇంటర్ పాసైన విద్యార్థులు ఈనెల 21వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అలివేలు మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీల్లో వివిధ కాంబినేషన్లలో కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్థులు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్‌ను ఫోన్ నం. 9440375698లో సంప్రదించాలన్నారు.

బైక్‌ను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

దుండిగల్,మే7 (ఆంధ్రజ్యోతి): బైక్‌ను వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. దుండిగల్ పోలీసు సేషన్ పరిధిలో బుధవారం ఈ దుర్ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మెదక్ జిల్లాకు చెందిన కోమట రఘు(23) మూడు నెలలుగా గండిమైసమ్మ చౌరస్తా ప్రాంతంలో నివాసముంటూ ప్రైవేట్‌గా ఉద్యగం చేస్తున్నాడు. బుధవార ఉదయం 6 గంటల సమయంలో మరో ఇద్దరు యువకులతో కలిసి బైక్‌పై గండిమైసమ్మ నుంచి గాగిల్లాపూర్ వైపు బయలుదేరాడు. మార్గం మధ్యలో పిస్తాహౌస్ ప్రాంతంలోని కేకే ఎంటర్ ప్రైజెస్ వద్ద గుర్తు తెలియని వాహనం వీరి బైక్‌ను ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న కొమట రఘు అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా ఇద్దరికి గాయాలు కావడంతో బాచుపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుడి సోదరుడు సాగర్ ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీ కెమెరాల ద్వారా ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గురించేందుకు ప్రయత్నిస్తున్నామని సీఐ తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్

● పరారీలో ఇద్దరు

పేట్‌బషీరాబాద్,మే7(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిలో ఒకరిని పోలీసులు అరెస్టు చేయగా, ఇద్దరు పరారీలో ఉన్నారు. పట్టుబడ్డ వ్యక్తి నుంచి ఒక కిలో 444 గ్రాముల గంజాయిని, బైక్‌ను పేట్‌బషీరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకుని కేసునమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి ప్రాంతంలోని అప్పెరల్ పార్కు వద్ద నలుగురు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కరీంనగర్‌కు చెందిన బిశ్వేశ్వర్(22) పట్టుబడగా టింకు, అఖిల్‌లు తప్పించుకున్నారు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్

జీడిమెట్ల,మే7 (ఆంధ్రజ్యోతి): ఐపీఎల్ క్రికెట్ పోటీల సందర్భంగా బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరిని ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరులోని దత్తపీఠం ప్రాంతానికి చెందిన నర్సింహ్మరాజు(45), నాగేశ్వరరావు(43)లు కొంత కాలంగా మహదేవపురంలో గది అద్దెకు తీసుకుని ఐపీఎల్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. పక్కా సమాచారంతో మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు బుధరం మధ్యాహ్నం దాడులు నిర్వహించి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. వారి నాలుగు బ్యాంక్ అకౌంట్లలో ఉన్న 3.62 లక్షల రూపాయలను సీజ్ చేశారు. ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు. జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లిఫ్ట్ గుంతలో పడి వృద్ధురాలి మృతి

జీడిమెట్ల,మే7(ఆంధ్రజ్యోతి): కూతురు ఇంటికి చుట్టపుచూపుగా వచ్చిన ఓ వృద్ధురాలు ప్రమాదవశాత్తు లిఫ్ట్‌గుంతలో పడి మృతి చెందింది. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ విషాద ఘటన వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. గోదావరిఖని ప్రాంతంలో నివాసముండే ఓద్యాల రాజేశ్వరి(69) కుత్బుల్లాపూర్ ప్రాంతంలోని మోడీ బిల్డర్స్ సిల్వర్ స్ప్రింగ్స్ అపార్టుమెంట్‌లో నివాసముంటున్న కుమార్తె రామలక్ష్మి, అల్లుడిని చూడటానికి మూడు రోజుల క్రితం వచ్చింది. లిఫ్ట్ గురించి అవగాహన లేని రాజేశ్వరి.. లిఫ్ట్ ఎక్కే క్రమంలో జారి గుంతలో పడి చనిపోయింది. ఆమె గుంతలో పడిపోయిన విషయాన్ని ఎవ్వరూ గమనించలేదు. అయితే, మూడు రోజులుగా రాజేశ్వరి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా, బుధవారం సాయంత్రం లిఫ్ట్ గుంత నుంచి దుర్వాసన రావడంతో అపార్టుమెంట్ వాసులు పరిశీలించగా, రాజేశ్వరి మృతదేహం కనిపించింది. వారి సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను వివరిస్తున్న డాక్టర్ శైలజ

దుండిగల్‌లో 'రైతుల ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు'

దుండిగల్,మే7(ఆంధ్రజ్యోతి): దుండిగల్ గ్రామంలో వ్యవసాయంపై ఆధునిక పద్ధతులు అనే విషయంపై ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో బుధవారం దుండిగల్‌లో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ కె.శైలజ మాట్లాడుతూ, వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు, ఆధునిక పద్ధతులు, యాజమాన్య పద్ధతులు అనే అంశాలపై రైతులకు వివరించారు. ఇందులో భాగంగా ఎరువుల యాజమాన్యం, భూసార పరీక్ష అవశ్యకత, మట్టి నమూనా సేకరణ పద్ధతి, వరిలో నీటి యాజమాన్యం తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. మండల వ్యవసాయ అధికారి యాదగిరి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో సహకార సభ్యులు రాజు, కె.శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, ప్రగతిశీల రైతులు సదానందరెడ్డి, అశోక్, రాజ్‌కుమార్, పాండురంగనాద్, నర్సింహతో పాటు దుండిగల్ గ్రామ రైతులు పాల్గొన్నారు.